# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 266 (కాంప్లిమెంటరీ కాపీ) 30-6 - 2024 పేజీలు : 12

Digital Edition







## మెగా టెక్స్‌టైల్ పార్కులో మొక్కలు నాటిన సీఎం రేవంత్



ప్రజా గొంతుక /వరంగల్

మెగా టెక్స్‌టైల్ పార్కులో మొక్కలు నాటినసీఎంరేవంత్‌వరంగల్‌జిల్లాగీసుకొండ మండలం శాయంపేటలోని మెగా టెక్స్ టైల్ పార్క్ కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. సీఎంకు మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వాగతం పలికారు. వన మహోత్సవంలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్కులో సీఎం మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించనున్నారు.హనుమకొండలోమహిళాశక్తిక్యాంటీన్‌నుప్రారంభించనున్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిపై సమీక్షించనున్నారు

## 'పుష్ప' విలన్ పై సుమోటో కేసు నమోదు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



'పుష్ప' విలన్ పై సుమోటో కేసు నమోదు

పుష్ప విలన్ ఫహాద్ ఫాజిల్‌పై కేసు నమోదయ్యింది. ఫహాద్ నిర్మిస్తున్నపింకేలీ సినిమా షూటింగ్ కేరళలోని ఎర్నాకులం ప్రభుత్వాసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డులో చిత్రీకరించడం జరిగింది. అయితే, సాధారణ రోగులను అందులోకి వెళ్లేందుకు అనుమతించకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మానవహక్కుల కమిషన్.. ఫహాద్ పై కేరళలో కేసు నమోదు చేసింది. పింకేలీ చిత్రంలో ఫహాద్ నటిస్తుండడం విశేషం

## మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూత



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

మాజీఎంపీరమేష్‌రాథోడ్‌కన్నుమూతఆదిలాబాద్‌మాజీఎంపీరమేష్‌రాథోడ్‌కన్నుమూశారు. శనివారంఉదయంఆయనఅస్వస్థతకుగురికావడంతోకుటుంబసభ్యులుహైదరాబాద్‌కుతరలించారు. ఆలోపేఆయనమరణించినట్టువైద్యులునిర్ధారించారు. కొంతకాలంగారాథోడ్‌కిడ్నీసమస్యవ్యాధితోబాధపడుతున్నారనితెలుస్తోంది. ఆయనతొలిసారి 1999లోఖానాపూర్‌ఎమ్మెల్యేగాటీడీపీ తరుపున గెలిచారు

## వైఎస్సార్ విగ్రహానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



ప్రజా గొంతుక న్యూస్/బాపట్ల

బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు మండలం అద్దేపల్లి దళితవాడలో గల వైఎస్సార్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనకు నిరసనగా పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.

## అకస్మాత్తుగా వరదలు ఐదుగురు జవాన్లు గల్లంతు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా-చుషల్ ప్రాంతంలో భారత సైన్యంవిన్యాసాలుచేస్తుండగాఆకస్మికవరదలుసంభవించాయి. ఈఘటనలోఐదుగురుజవాన్లుగల్లంతయ్యారు. (శనివారం)తెల్లవారుజామునఈప్రమాదం చోటుచేసుకుంది.



## 'తెలంగాణకు హరితహారం' పేరు మార్పు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

గత ప్రభుత్వం ప్రారంభించిన 'తెలంగాణకు హరితహారం' పేరును కాంగ్రెస్ సర్కార్ మార్చింది. ఆ కార్యక్రమాన్ని 'వనమహోత్సవం'గా మారుస్తూ పభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జులై మొదటి వారం నుంచి 9 విడతలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఇందులో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కానున్నారు. టేకు, వేప, కానుగ, సుబాబు, చింత, మామిడి, నిమ్మ, జామ, కొబ్బరి వంటి పలు రకాల మొక్కలను నాటనున్నారు.

## తెలంగాణలో ప్రతి ఊరికో మీ సేవా కేంద్రం




ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తెలంగాణలో ప్రతి ఊరికో మీ సేవా కేంద్రంతెలంగాణలోని ప్రతి గ్రామంలో మీ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని కేటాయించనుంది. ఇందుకోసం రూ. 2.50 లక్షల రుణాన్ని అందజేయనుంది. ఇంటర్ పాసైన మహిళలను మీసేవ ఆపరేటర్లుగా ఎంపిక చేసి, వారికి నెలపాటు శిక్షణ ఇచ్చి ఆగస్టు 15లోగా ప్రారంభించనుంది. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల, ఇతర భవనాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న డిప్యూటీ సీఎం





ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొండగట్టును సందర్శించారు. శనివారం ఉదయం కొండగట్టు చేరుకున్న పవన్ అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేగంపేట విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన కొండగట్టు చేరుకున్నారు పవన్ కళ్యాణ్. కొండగట్టుకు చేరుకునే మార్గం మధ్యలో పెద్ద ఎత్తున అభిమానులు పవన్ కు స్వాగతం పలికారు. కొత్తపల్లి క్రాస్ రోడ్స్ దగ్గర జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ను గజమాలతో సత్కరించారు. పవన్ టూర్ నేపథ్యంలో పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టు చేరుకున్న పవన్ కళ్యాణ్ కు ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఎన్నికలకు ముందు ముడుపులు కట్టిన పవన్, ఇవాళ ముక్కులు చెల్లించుకున్నారు. పవన్ కళ్యాణ్ రాకతో కొండగట్టు ఆలయానికి పెద్ద ఎత్తున అభిమానులు చేరుకోవటంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. దర్శనం అనంతరం తిరిగి రోడ్డు మార్గాన హైదరాబాద్ బయలుదేరారు పవన్.



## హెరిటేజ్ సిటీగా వరంగల్

ప్రజా గొంతుక /వరంగల్: హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షిస్తున్నారు. సీఎస్‌తో పాటు డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



## 12 మంది మావోయిస్టులు లొంగుబాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, నేషనల్ పార్క్ ఏరియా కమిటీ రూ. 5 లక్షల రివార్డు ఉన్న పీపీసీమ్ ప్రెసిడెంట్, సీఎన్ ఎంప్రెసిడెంట్‌భార్యాభర్తలులొంగిపోయారు. భైరామర్ ఏరియా కమిటీ,గంగలూర్ ఏరియా కమిటీ, నేషనల్ పార్క్ ఏరియా కమిటీ పోలీసుల ఎదుట శనివారం ఎదుట శనివారం 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 2024 సంవత్సరంలో ఇప్పటివరకు 123 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా, పలు ఘటనల్లో పాల్గొన్న 273 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ జనరల్ సీఆర్పీఎఫ్ దేవేంద్ర సింగ్ నేగ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బీజాపూర్ డా. జితేంద్ర కుమార్ యాదవ్ ఎదుట లొంగిపోయారు.



## డీఎస్ పార్థివ దేహంపై కాంగ్రెస్ కండువా కప్పిన పీసీసీ నేతలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పీసీసీ మాజీ చీఫ్ డీఎస్ పార్థీవదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి గౌరవించిన కాంగ్రెస్ .డీఎస్ పార్థివ దేహంపై

కాంగ్రెస్ కండువా కప్పగానే డీఎస్ చివరి కోరిక తీరిందని సంతృప్తి వ్యక్తం చేసిన డీఎస్ స్నేహితులుడీఎస్ పార్థివదేహంపై కాంగ్రెస్ కండువా కప్పిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్.

# నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన
# డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ 2సి లో రూ 16లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.అనంతరం రెడ్డీస్ ఎవెన్యూ1ఎ, 1బి, 1సి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరారు. డిప్యూటీ మేయర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ అరుణ్,రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురునాథ్, జనరల్ సెక్రెటరీ చుక్క సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ధనంజయ్, ట్రెజరర్ మురళి, జగన్ మోహన్, కాలనీ సభ్యులు,స్థానికులు,కాంట్రాక్టర్ అలీమ్, సంజయ్,తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగ మాటేటి సంజీవ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్.








సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా మాటేటి సంజీవ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ 23వ ప్రతిష్టాపన మహోత్సవం లో భాగంగా స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ జిల్లా గవర్నర్ లయన్ చిదుర సురేష్ నూతన అధ్యక్షులుగా లయన్ మాటేటి సంజీవ్ కుమార్, కార్యదర్శిగా పిట్టల వెంకటేష్, కోశాధికారిగా పూసాల సాంబమూర్తి,ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి చిదుర సురేష్ మాట్లాడుతూ సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, కంటిచూపు లేనివారికి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసి అంధులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించినారని అభినందించారు.అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మరిన్ని ఉత్తమ సేవలు చేస్తూ క్లబ్ యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న కాలంలో క్లబ్ సభ్యుల సమన్వయంతో చక్కటి సేవా కార్యక్రమాలను చేపడుతూ జిల్లాలోనే ఉత్తమ క్లబ్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ చిదుర సురేష్, రీజియన్ చైర్మన్ గాలిపెల్లి వెంకట్, జోన్ చైర్మన్ వేముల విష్ణుమూర్తి, జి ఎల్ టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, కొండ రాంబాబు, సుధాకర్, కార్యవర్గ సభ్యులు దీకొండ భూమేష్, గజభీంకార్ జగన్, నవీన్, సంపత్ నూతనంగా చేరిన 10 మంది సభ్యులతో పాటు పాఠశాల డైరెక్టర్ క్రిష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ అంతయ్య ఆశయాలను లక్ష్యాలను సాధిస్తాం

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యానాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సాటు అంతయ్య 32వ వర్ధంతిని గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంతయ్య అమర్ రహే అంతయ్యకు జోహార్లు అర్పిస్తూ ర్యాలీ స్తూపం వరకు చేయడం జరిగింది. స్తూపం దగ్గర సభ నిర్వహించి ముందుగా అంతయ్య చిత్రపటానికి అంతయ్య తల్లి ఎల్లమ్మ,అంతయ్య కుమారుడు విజయ్ పూలతో నివాళులు అర్పించారు. గ్రామస్తులందరూ పూలతో నివాళులర్పించిన్నారు. ఈ సభకు అధ్యక్షులుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యా నాయక్ మాట్లాడారు. కామ్రేడ్ సాటు అంతయ్య ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి సింగారం గ్రామంలో ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని అన్నారు. గత 32 సంవత్సరాల క్రితం అచ్చంపేట నియోజకవర్గం ప్రాంతంలో కామ్రేడు అంతయ్య ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది దుర్మార్గులు నక్సలైట్లతో చేతులు కలిపి ఈ ప్రాంతంలో అంతయ్య ఉంటే మన ఆటలు సాగవని అంతయ్యను నడి ఊరిలో మధ్య రాత్రి సమయంలో కాల్చి చంపారు.అంతయ్య చనిపోయిన అంతయ్య ఆశయాన్ని ముందుకు తీసుకపోవడానికి చాలా మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ముందుకు వస్తున్నారని అయన అన్నారు.ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో 400 సీట్లు గెలుస్తామని ప్రచారం చేశారు. కానీ ఇండియా కూటమిలో ప్రధాన పాత్ర పోషించిన సిపిఎం పార్టీ ప్రభావం వల్ల నరేంద్ర మోడీ దూకుడుకు ముక్కుతాడు వేసి 240 సీట్ల మధ్యనే బిజెపి దూకుడు ఆగిపోవలసి వచ్చిందని అన్నారు. ఒకవేళ అదే జరిగితే ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు రిజర్వేషన్లు ఉండేవి కావు దాన్ని కూడా మార్చేవారని అన్నారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం బీహార్లో నితీష్ కుమార్ పైన ఆధారపడి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడపవలసి వస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వము చిరకాలము ఉంటదని కూడా గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రచారంలో ఎక్కడ కూడా అభివృద్ధి మాటనే లేదు ఏమైనా కులం పేరు మీద మతం పేరు మీద ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడిపి రాజకీయాలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఇది మానుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు.పేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారన్నారు. ఈ హామీలన్నీ నెరవేర్చకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంతయ్య కుమారుడు విజయ్ కుమార్, తల్లి ఎల్లమ్మ,సిపిఎం పార్టీ సింగారం శాఖ కార్యదర్శి బక్కయ్య,సీనియర్ నాయకులు చిన్న అంజనేయ,బొల్లు చిన్నయ్య,నీలం అంతయ్య, నీలం వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య,చంద్రు నాయక్,మహిళలు బుచ్చమ్మ,పార్వతమ్మ,కృష్ణమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు, రాయచోడ గ్రామ సిపిఎం నాయకులు వెంకటయ్య, లింగమయ్య, బొమ్మనపల్లి సిపిఎం నాయకులు వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా పనిచేసిన జ్యోతి రెడ్డి



హైదరాబాద్ జూన్ 29 ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమమే ఊపిరిగా పనిచేసిన పోతు జ్యోతి రెడ్డి పోరాటంలో భాగంగా అనేకమంది ఉద్యమ యోధులను తయారుచేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవసరమైతే తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ గొంతుకగా పనిచేసే అనేకసార్లు ఆనాటి సమైక్య పాలకులు పెట్టిన కుట్ర కేసులలో జైలు జీవితాలను గడిపి .లాఠీ చార్జీల లెక్క చేయడమే కాకుండా పోరాటమే ఊపిరిగా తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా పనిచేస్తూన్న క్రమంలో ఆనాటి సమైక్య పాలకులు ఎలాగైనా జ్యోతి రెడ్డిని కట్టడి చేయాలని ఉద్దేశంతో కేసులు పెట్టి జైలు పంపించడం జరిగింది. అయినా వెనకడుగు వేయకుండా పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన మహిళా ఉద్యమ నాయకురాలు చరిత్ర మరువలేనిది జ్యోతి రెడ్డి ప్రస్తుతానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు మరొకసారి ఉద్యమ వందనాలతో ఉద్యమకారుల ఫోరం

# ఎవరైతే గురువుని వెంబడించుదురో అట్టి శిష్యుని విజయం కొనసాగుతుంది

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి నక్కల లింగారెడ్డి
అనుముల మండలం
(హాలియా మున్సిపాలిటీ )

మేము మెస్సయ్యను కనుగొంటిమి అని ప్రభువైన యేసు యొక్క మొట్టమొదటి ఇద్దరి



శిష్యులలో ఒకరైనటువంటి ఆంధ్రెయచే ప్రకటింపబడెను. టోజర్ తనదైనందిన ప్రార్థన ఈ విధంగా చేయును.ఈరోజు నేను మీ ముఖము చూడవలెను నాకు ఇది చాలు.ఈ లోకంలో మరి ఏది నన్ను ఆకర్షించదు.శిష్యత్వం ఈ లోకంలో ద్వేషించే వస్తువుల పట్టికను రాసుకొనదు. ఎవరైతే ఆయన గురువు (బోధకుడు) యొక్క సౌందర్యమును చూచుదురో ఏదో ఒకటి కాదు మరేదో కాదు సర్వంను అతను సంతోషంతో ద్వేషించుటకు ఇష్టపడును.(ఫిలిప్పీ.3:12 ) "ఇదివరకే నేను గెలిచితినని యైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుట లేదు గాని, నేను దేని నిమిత్తము క్రీస్తుయేసు చేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తు చున్నాను.ఇక్కడ పౌలు సూచించిన దానిని అనుపదము ఏమి సూచిస్తుంది ఆ వచనమే క్రీస్తు యేసే జవాబు అని సూచిస్తుంది.లేఖనములు మనం చూసినప్పుడు, దమస్కు మార్గములో పౌలు ప్రభువైన యేసును కలిసిన ఆ దినమున అకస్మాత్తుగా ఆకాశం నుండి ఒక వెలుగు అతని చుట్టూ ప్రకాశించెను.(అపో.కా9:3) కాబట్టి ఎవరైతే ఆయనను పట్టుకొనెనో ఆ యేసుపట్ల పౌలు సంపూర్ణమైన ఆసక్తిని కనపరిచెను మరియు ఆ పర సంబంధమైన బహుమానము (యేసుక్రీస్తు) (వచనం14) పొందవలెనని కోరికతో పరుగుపందెం యొక్క ముగింపుకు కొనసాగుతున్నానని చెప్పెను. ఈ లోకంలో సాధారణంగా ఎటువంటి పరుగుపందెం అయిన దానికి ఒక దిక్కున ప్రారంభస్థానము మరియు దానికి వ్యతిరేక దిశలో అంతిమస్థానము ఉండును. అయితే ఒక నిజమైన క్రైస్తవుడు యొక్క జీవితం క్రీస్తుతో ప్రారంభమై క్రీస్తుతో అంతమగువరకు కొనసాగును నీవు లేఖనములను తెలియజేయు రహస్యమును గ్రహించగలిగావామన క్రైస్తవ జీవితంలో ఈ పదెం యొక్క రహస్యమును కనుగొనలేరో అటువంటి వారు పరుగుపందెంలో పరిగెత్తినప్పటికీ ఆ రహస్యమును కనుగొనలేరు1 కొరింథి 9 :24, 25 అని పౌలు చెప్పెను ఈ కారణమునుబట్టి ఎవరైతే ప్రారంభించి మరియు ముగించెదరో వారి కన్నులు దేవుని మహిమను చూడలేరుప్రార్థన:-మా పరలోకపు తండ్రీ గురువు (బోధకుని) యొక్క మహిమలో పట్టబడిన శిష్యుని గురించి మాకు చూపించినందుకు వందనములు మరియు జయ జీవితమును కొనసాగించుటకు మమ్మును ముందుండి నడిపిస్తున్నందుకు వందనాలు. ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రీ ఆమెన్.రచయిత జాక్ పూనెన్

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలి..

## కార్యదర్శి సతీష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అని పంచాయతీ కార్యదర్శి జి సతీష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పాఠశాల పనులను పరిశీలించారు విద్యార్థుల తో సమావేశం నిర్వహించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు కి ఎలాంటి ఇబ్బంది పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతము అని తెలియజేసారు. మధ్యానభోజనం విద్యార్థులతో కలిసి తిని విద్యార్థులు కి నాణ్యమైన భోజనం అందించలి అని మధ్యాహ్న భోజన కార్మికులని ఆదేశించారు.

## లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు-2024 అందుకున్న అంకం చంద్ర మౌళి



ప్రజా గొంతుక జోన్ 29 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళికి లైఫ్ టైం అచీవమెంట్ నేషనల్ అవార్డు 2024,అంకం చంద్రమౌళి తాను 34 సం. రాలు విద్యారంగంలో, 12 సం రాలు ప్రభుత్వ పెన్షందారుల సంఘానికి, సంవత్సర కాలము లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర ద్వారా బీద విద్యార్థులకు, బీద కుటుంబాలకు సహాయం చేయడం, ఉచిత ఆరోగ్య, కంటి పరిక్షా కేంద్రాలు నిర్వహించడం, కరోనా సమయంలో పనులు లేక ఆహారానికి అవస్థలు పడుతున్న కూలీజనాలకు మేమున్నాం అంటూ పద్మశాలి ప్రొఫెషనల్, ఆఫీసియల్ అసోసియేషన్ ద్వార నిత్యావసర సరుకులు అందజేయడం మొదలగు కార్యక్రమంలో చురుకుగా పాలుగొంటున్న సేవలకు గుర్తింపుగా బహుజన సాహిత్య జాతీయ అకాడమి న్యూ ఢిల్లీ వారు 2024 సంవత్సరానికి లైఫ్ టైమ్ అచీవమెంట్ జాతీయ అవార్డు ఈ నెల 25 తేదీన సుందరయ్య విజ్ఞాన భవనంలో జరిగిన సమావేశంలో బహుజన సాహిత్య జాతీయ అకాడమి న్యూఢిల్లి అధ్యక్షులు నల్ల రాదాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహిత అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ఆనందంగా వుంది అని ఈ సమాజము పట్ల నా బాధ్యతనుగుర్తుంచుకుంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమకారులు దరువు ఎల్లన్న, మచ్చ బాస్కర్ రాష్ట్ర బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు, అవార్డు కమిటీ జిల్లా అధ్యక్షులు, సామాజిక వేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాలుగోన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి. కల్వకుంట్ల చంద్రశేఖరరావుని మర్యాదపూర్వకంగ కలిసినరాష్ట్రవర్కింగ ప్రెసిడెంట్. కోనేటి నరసింహ



ప్రజా గొంతుక ప్రతినిధి నల్లగొండ జిల్లా

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. కోనేటి నరసింహ. అయిన సందర్భంగా.కెసిఆర్ ఫామ్ హౌస్ లో.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కోనేటి నరసింహనీ ఘనంగా సన్మానించడం జరిగింది.

## ప్రైవేట్ విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//



నేటి సమాజంలో విద్య వ్యాపారంగా మారిపోయిందని, కేజీల లెక్కన విద్యను అమ్ముకుంటున్నారని, ప్రైవేటు విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను శనివారం హాలియా లో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా మారిందని, నాణ్యమైన విద్య పేరిట ప్రైవేట్ పాఠశాలలు విచ్చల విడిగా దందా ప్రారంభించారని, వారన్నారు. పేద మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులు వారి సంపాదన పాఠశాల ఫీజుల కు సరిపోవటం లేదని వారన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రైవేటు పాఠశాలలకు వివిధ రకాల పేర్లు పెట్టి,రంగురంగుల కరపత్రాలు , హోర్డింగులు, బోర్డులు, ఫ్లెక్సీలతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆకట్టుకుంటున్నారని, విద్యతోపాటు, పాఠశాలలో ఫీజులు, బట్టలు, బూట్లు, టై,బెల్టు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూవ్యాపారం చేస్తున్నారని వారన్నారు. వీటితోపాటు వ్యాన్ ఫీజు ఇతర రకాల ఫీజులతో ప్రారంభంలో మాయమాటలు చెప్పి తర్వాత, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహిస్తూ కార్పొరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారన్నారు. విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలు ఇచ్చే మామూళ్ల మత్తులో చూసి చూడనట్టు వ్యవరిస్తున్నారని వారన్నారు. అన్నీ కలిపి ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్కేజీ విద్యార్థులకు 30 వేల నుండి 40 వేల పై గా సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించాల్సి వస్తుందని వారన్నారు. పాఠశాలలో ఎక్కడ మౌలిక వసతులు లేకపోయినప్పటికీ, ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న వారే లేరని, ప్రభుత్వం ఒకే ఫీజు విధానాన్ని తీసుకురావాలని,అధిక ఫీజుల దందాలు అరికట్టాలని,అనుమతులు లేని పాఠశాలలపై, అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.విద్య ప్రైవేటీకరుణకు వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున,దొరేపల్లి మల్లయ్య,మేకల వెంకన్న.జీవన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యా హక్కు చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి.

జిల్లా వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్
రాష్ట్ర అధ్యక్షుడు

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//



ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యా హక్కు చట్టం 2009 -అమైండ్ మెంట్ 121సి యాక్ట్ ప్రకారం విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఈరోజు నల్గొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి కలెక్టరేట్ కార్యాలయంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ( మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ) రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లను నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేసే విధంగా తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మరియు సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రతి సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించి బోధన మరియు బోధనేతర సిబ్బంది ని పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి అదే విధంగా లిఅన్ని ( ఎస్సీ ,ఎస్టీ , బీసీ ,మైనారిటీ ) సంక్షేమ హాస్టళ్లలో సిసి కెమెరా లను కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారువినతి పత్రం ఇచ్చిన వారిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ ,డోల్ దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్గ యాదయ్య ,యడవల్లి శ్రీనివాస్ ,అందుగుల ఆనంద్ ,నారపాక లక్ష్మణ్ బచ్చలికూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అలరించిన బాలసభ



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి లో జరిగిన బాలసభ సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి.తెలంగాణ ప్రభుత్వము విద్యాశాఖ వారు విద్యార్థులను సాంస్కృతికంగా సాహిత్య పరంగా అభివృద్ధిపరిచేందుకై ప్రతినెల నాలుగవ శనివారము 'నో బ్యాగు డే'ను నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల్లో ఉన్న సృజణాత్మకత శక్తులను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమము ఉపకరిస్తుందని విద్యార్థిని విద్యార్థులు బాలసభను ఉపయోగించుకొని చక్కటి సాంస్కృతిక నిర్వహించాలని కవితలు, గేయాలు, పాటలు వినిపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన దేశభక్తి నృత్యాలు, విద్యార్థులు పాడిన పద్యాలు గేయాలు అద్భుతంగా అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ రాజేందర్, రమేష్, అవినాష్,ఐలయ్య మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

గతంలో ప్రభుత్వం అసెంబ్లీలో మాట ఇచ్చిన ప్రకారం ఇదే పదోన్నతుల్లో 4590 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో పి ఆర్ టి యు టి ఎస్ దోమ మండల అధ్యక్షులు ఆర్.కేశవులు ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వానిడిమాండ్చేశారుపండిట్,పీఈటీ ల అప్గ్రేడేషన్ విషయంలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాట ఇచ్చి నేడు వాటి గురించి మాట్లాడక పోవడం శోచనీయం. ఇచ్చిన మాట ప్రకారం ఇదే పదోన్నతులో పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి అన్యాయానికి గురికాబడిన సెకండరీగ్రేడ్ఉపాధ్యాయులకుపదోన్నతులు కల్పించిన్యాయంచేయగలరని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

## నల్గొండ కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే.వారికి రెగ్యులర్ గా వేతనాలు ఇవ్వాలని ఐద్వా డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించడం జరిగింది. నల్గొండ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల పద్మ మరియు సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ గడచిన గత మూడు రోజుల నుండి నల్గొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సర్వేలో భాగంగా వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచిపానగల్ అర్బన్ హాస్పిటల్ లో వర్షం వచ్చినప్పుడు పేషెంట్లు హాస్పిటల్లోకి రావడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. పాములు తేళ్లు వచ్చేవి. మూడు సెంటర్లలో వేతనాలు నెలనెలా రావాలని కోరుతూ ముఖ్యంగా మాన్యం చల్క అర్బన్ హాస్పిటల్ కిరాయి భవనంలో ఉంది.సొంత భవనం నిర్మించాలని కోరుతూ మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇంకొక డాక్టర్ ని రిఫర్ చేయాలని కోరుతూ లైన్ వాడ కేంద్రంలో మెడిసిన్ కొరత ఉంది. మాన్యం చేల్క సెంటర్లో ప్రభుత్వం కరెంట్ బిల్లు బాధ్యత వహించాలి మరియు అక్కడ ఉన్న స్టాఫ్ వైఫై కనెక్షన్ వాళ్ళ సొంత ఖర్చులతోనే ఉపయోగించుకుంటున్నారు. అది కూడా ప్రభుత్వమే భరించాలి. పట్టణంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏరియా హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని ఐద్వా డిమాండ్ చేశారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న



## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండల కేంద్రములోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ నందు చింతపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కంచర్ల రంజిత్ రెడ్డి-శిల్ప ల పుత్రిక ఏకలవ్య రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఏకలవ్య రెడ్డి ని ఆశీర్వదించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో పెద్దవూర తాజా మాజీ యంపిపి అనురాధ సుందర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి,కలసాని చంద్రశేఖర్ యాదవ్,రిక్కల రామకృష్ణారెడ్డి,చంద్రారెడ్డి, అబ్దుల్ కరీం, అనుముల కోటేష్,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ గా యాదముద్దుబిడ్డ కు అవకాశం కల్పించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం



మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి ప్రేమ అభిమానం పొందిన నేత,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అనుచరుడు, కర్నాటి లింగారెడ్డి శిష్యుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అభిమాని అయిన ఆయన ఎవరో కాదు పోరాట యోధుడు గత బి.ఆర్ ఎస్ ప్రభుత్వం లో వెనకడుగు వేయకుండా ముందు నడిచి పోలీస్ కేసులను సైతం ఎదుర్కొని గత 2009 ఎలక్షన్స్ నుంచి ప్రత్యక్ష రాజకీయాలలో ఉంటూ ఊరి ప్రజలతో మమేకం అవుతు జానారెడ్డి గెలుపులో, ఎంపీ, ఎమ్మెల్యే గెలుపులో ప్రత్యక్షంగా పాల్గొని విజయతీరాలకు చేరుటకు ముఖ్య పాత్ర పోషించిన నేత,నోముల నరసింహాయ్య మరణం అనంతరం వచ్చిన బై ఎలక్షన్ లో ఇంచార్జిగా వచ్చిన నేతలు బయపెట్టిన, ప్రలోబాలకు గురి చేసిన వాటిని అన్నిటిని లెక్కచేయకుండా జానారెడ్డి అండ కాంగ్రెస్ జెండా అనే నినాదంతో ముందుకు సాగిన నేత, గత 2023 ఎలక్షన్ లో నోముల భగత్ ఎమ్మెల్యే గా శిలా పలకలు వేస్తుంటే శిలా పలకలు మాకు వద్దు బ్రిడ్జ్ నిర్మాణాలు చేపట్టండి అని చెప్పిన నేత,గత పాలకుల నిర్ణయాలను ఎప్పటికప్పుడు తనదైన శైలిలో ప్రశ్నించిన నేత ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో కార్యక్రమాలు చేసిన నేతఆయనే నడ్డి శివకృష్ణ యాదవ్ కనుక ఎమ్మెల్యే,ఎంపి దయచేసి మీ గెలుపులో కష్ట పడిన మా యాదవ బిడ్డ, జానారెడ్డిని దేవుడిలా భావించే మా యాదవ బిడ్డ కు హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గం యాదవ బిడ్డల తరుపున కోరుతున్నాము

## ఉద్యోగ విరమణ అనంతరం ప్రజాసేవలో గడపాలి తుమ్మల వీరారెడ్డి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా




ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని అనంతరం ప్రజాసేవలో గడపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ రీజియన్ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆకాంక్షించారుశనివారం టిజి ఆర్ టి సి కంట్రోలర్ గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ డిపో కార్యదర్శిగా పని చేస్తున్న బోడ స్వామి ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగింది. ఈ సందర్భంగా బోడ స్వామి దంపతులకు సన్మానం చేసి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఆర్టీసీ డ్రైవర్ గా, కంట్రోలర్ గా సేవలందించి ఉద్యోగ నిర్వహణలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శిగా ఉద్యోగ కార్మికుల సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు.ఆర్టీసీ పరిరక్షణ ఉద్యోగుల హక్కుల రక్షణ కోసం పనిచేసిన బోడ స్వామి ఉద్యోగ విరమణ అనంతరం పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజా జీవితం గడపాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షులు కందుల నర్సింహ, డిపో ఉపాధ్యక్షురాలు రేవతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, నగేష్ ,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట కూరగాయల మార్కెట్ పునః ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

పాత కూరగాయల మార్కెట్ స్థానంలోనే మళ్లీ మార్కెట్ ను ప్రారంభించనున్నారు. కలెక్టర్, మంత్రి ఆదేశాల మేరకు పూర్వ ప్రదేశంలోనే కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మున్సిపల్ సమావేశంలో కమిషనర్ పేర్కొన్నారు. మార్కెట్ రీఓపెనింగ్ సహకరించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ దేశినీ స్వప్న, స్థానిక కౌన్సిలర్ రావికంటి రాజు ను భారత్ మార్కెట్ కమిటీ సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. కౌన్సిలర్ రావి కంటి రాజు చొరవతోనే కూరగాయల మార్కెట్ పున :ప్రారంభం కాబోతున్నదని, ప్రజలకు అండగా నిలుస్తున్న కౌన్సిలర్ సేవలను పట్టణవాసులు కొనియాడారు. పాత కూరగాయల మార్కెట్ ప్రదేశంలోనే మళ్లీ మార్కెట్ రాబోతున్నదని పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ కూరగాయల మార్కెట్ సభ్యులు రామంచ నరసింహ, ఆకినపల్లి వెంకన్న, రేణికుంట రాజు, అయిత శ్రీనివాస్, గుర్రం పరశురాం, బోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యకు పేద విద్యార్థులను దూరం చేసే కుట్ర



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

దేశవ్యాప్తంగా సంచల ఆత్మకంగా మారిన నీట్ పేపర్ లీకేజీ పై

బిఆర్ఎస్వి జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ అధ్యక్షతన స్థానిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్,హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ 24 లక్షల వైద్య విద్యార్థుల భవిష్యత్తు లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు గత 20 రోజులుగా విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు చేసిన నిమ్మకు నీరెత్తనటిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఈ రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని కేంద్రంలో పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్ష నేతలకు నీట్ అవకతవకలపై మాట్లాడే అవకాశం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నీటి అవకతవకులపై మాట్లాడితే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసి నిరుద్యోగులను విద్యార్థులను ఉసిగొలిపి అధికారం చేదెక్కిన తర్వాత విద్యార్థులను నిరుద్యోగులను ఉద్యోగులను విస్మరించిన రేవంత్ రెడ్డికి త్వరలోనే తగు బుద్ధి చెప్తారని ఇప్పటికైనా నీట్ విద్యార్థుల పక్షాన నిలబడి ఈ రాష్ట్రంలోనే ప్రవేశ పరీక్షలు నిర్వహించే విధంగా సుప్రీంకోర్టును ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కోరాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల రాబోయే రోజులలో విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ రాష్ట్రంలో కేంద్ర మంత్రులుగా తెలవమని అవుతున్న బండి సంజయ్ కిషన్ రెడ్డి ఎందుకు నేటి విద్యార్థులకు న్యాయం జరిగే దిశగా పోరాటం చేయడం లేదని అధికార దాహం కోసం పరితపించుండే మంత్రులను భవిష్యత్తులో రోడ్లమీద తిరగనియ్యమని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రాపర్తి అరవింద్ గౌడ్ చింతల కౌశిక్ పర్లపెల్లి శ్రీనివాస్ పాతకలా అజయ్ పాకాని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## 47 అంశాలతో కూడిన కౌన్సిల్ ను ఆమోదం తెలిపిన పాలకవర్గం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి 47 అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ ఛైర్మెన్ రాజేశ్వర్ రావు సార్, కమీషనర్ మహమ్మద్ అయాజ్ సార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి వార్డుకు 5లక్షల చూపిన నిధులను కేటియించగా, కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రుద్రభూమికి 50 లక్షలు కేటాయించగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రానున్న వర్ష కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో ఫాగింగ్ మిషన్ సంబంధించిన సామాన్ల కొనుగోలుకు నిధులు కేటాయించగా కౌన్సిల్ లో పాలకవర్గం ఆమోదం తెలిపింది. 47 అంశాలతో కూడిన కౌన్సిల్ అంశాలను పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి గారు, మేనేజర్ భుపాల్ రెడ్డి సార్, ఏఈ, కౌన్సిలర్లు, సీనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ప్రధానోపాధ్యాయులు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి:

రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ చెట్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఆవరణలో మొక్కలను నాటాలని విద్యార్థులకు సూచించారు దేశంలో వాతావరణ కాలుష్యం రోజు రోజుకి పెరుగుతున్నది కావున వాతావరణ కాలుష్యం తగ్గించడానికి సకాలంలో వర్షాలు కురవాలన్నా ప్రతి ఒక్కరు తన ఇంటి ముందు ఒక చెట్టును నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ ,రవీందర్ ,మల్లేశం గంగ జమున, సత్యనారాయణ ,నాగరాజు గంగాధర్ ,వనిత శివానందం యాస్మిన్ ఫాతిమా ,పద్మజ, పిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఎ ముట్టడి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పలు వలస ఆదివాసీల గ్రామాలను సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ నాయకత్వం పర్యటన సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండాచరణ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో మమేకమై జీవిస్తున్న మూల ఆదివాసీలను గత ప్రభుత్వం అసలు గిరిజనులే కాదని వారినీ అవమానించింది. ఈ ప్రాంతం నుంచి వెళ్లిపోవాలని ఇక్కడ భూమిపై వీరికి హక్కు లేదని పోడు పట్టాలు ఇవ్వమని, వారికి ఇచ్చిన సర్టిఫికెట్లను రద్దు చేయాలని భవిష్యత్తులో ఎటువంటి సర్టిఫికెట్ ఇవ్వమని చెప్పింది. దాని కారణంగా ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు సర్టిఫికెట్లు లేక విద్యార్థులు చదువులకు దూరమయ్యారు. ఎన్నికల్లో మూల ఆదివాసులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏజెన్సీ గ్రామాల పోడు సాగుభూములు అన్నింటికీ పట్టాలిచ్చి సాగునీటి సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా వలసదివాసి గ్రామాలకు రక్షిత మంచినీరు విద్యుత్తు రహదారి సౌకర్యం విద్యా వైద్య సదుపాయం రేషన్ కార్డులు కుల సర్టిఫికెట్ ఇవ్వాలని అందుకు అవసరమైన నిధులు కేటాయించి కృషి చేయాలని అన్నారు వలస ఆదివాసీల పోడు భూములకు సర్వే చేసి పట్టాలి ఇవ్వాలని వారి గ్రామాలకు ఇండ్లకు గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం జూలై ఒకటవ తారీఖున జరిగే ఐటిడిఏ భద్రాచలం ముట్టడి కార్యక్రమాన్ని ప్రతి ఆదివాసి పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ చెన్నం మోహన్ గ్రామస్తులు కన్నయ్య. రమేష్. లక్ష్మయ్య. రాజు. భద్రయ్య. నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముల్కనూర్ సొసైటీ వ్యవస్థాపకులు ఏకే లివిశ్వనాథరెడ్డి 38వ వర్ధంతిలి

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి





హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం

ముల్కనూర్ సహకార గ్రామీణ సొసైటీ వ్యవస్థాపకులు కీశే ఏకే విశ్వనాథరెడ్డి 38వ వర్ధంతి వేడుకలు ముల్కనూర్ సొసైటీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి సొసైటీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సీనియర్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వనాథరెడ్డి స్థాపించిన సొసైటీ నాణ్యత, నమ్మకం,పట్టుదలతో సేవలందిస్తూ అంతర్జాతీయ స్థాయి పేరు ప్రఖ్యాతలు గడించిందన్నారు. ఇది సంఘ సభ్యులు,పాలకవర్గం,సిబ్బంది సమిష్టి కృషి ఫలితం అన్నారు. ఈ సొసైటీ ద్వారా ఏడువేల మంది సభ్యులు,వారి కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తుందని తెలిపారు. సంఘ సభ్యుల సంక్షేమమే సొసైటీ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. సొసైటీ అభివృద్ధికోసం ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి,జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు, సొసైటీ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



ప్రజాగొంతుక న్యూస్// భీమదేవరపల్లి

హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ సూచన మేరకు కొప్పుర్ గ్రామంలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల సురేందర్ గౌడ్ కుటుంబ సభ్యులను స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని,వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు వారం లోపు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 29

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలలోచేపట్టిన మరమ్మతులు, పెండింగ్ పనులు వారంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా మాట్లాడుతూ వారంలోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలని, పాఠశాల పండ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నూతన అంగన్వాడీల నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు .శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలనిఆదేశించారు. చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డి ఈ ఏ ఈ, లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో దానికి సంస్థలు అదుపు కలెక్టర్ చంద్రశేఖర్,డిఈవో వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డిఓ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పాట మూగబోయి నేటికీ సంవత్సరం

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్29 (చిక్కిరి శ్రీకాంత్)



హస్తినాపురం జి. యస్. ఆర్ కన్వెన్షన్ హాల్ నంది తెలంగాణ ఉద్యమ గాయకుడు కీ. శే సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీ ఆర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ అర్కల కామేష్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు మీర్ పేట్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాల్ రాజ్, కందుకూర్ పార్టీ అధ్యక్షుడు జయందర్, సంరెడ్డి వెంకట్ రెడ్డి, అవినాష్ పాల్గోన్నారు.



## డాక్టరెట్ సేవారత్న అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డాక్టరెట్ సేవారత్న అవార్డు గ్రహీత, బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి డా"వెన్న ఈశ్వరప్ప ఇటీవల డాక్టర్ పట్టా తీసుకున్న సందర్భంగా మొదటిసారిగా కుల్కచర్ల మండల బీజేపీ కార్యలయానికి విచ్చేసిన శుభ తరుణంలో వారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ముజాహిద్ పూర్ గ్రామ వివేకానంద స్వామి విగ్రహా ఏర్పాటు ఖర్చుల నిమిత్తం 50,000/- రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య,బీజేపీ సీనియర్ నాయకులు కమ్మరి మోనాచారి, బిచ్చన్న,భీమయ్య,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, బీజేపీ నాయకులు రాతికింది రాజు, పెర్మలా వెంకటేష్,పోమాల నరేష్, విజయ్,మనోహర్,ధనుంజయ్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు...

# హిందూ మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదు - శ్రీరాములు అందెల

వినాయకుని మండపంపై కక్ష

కమిషనర్, మేయర్ మరియు స్థానిక కార్పొరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కాలనీవాసులు

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బిజెపి శ్రేణులు, హిందూ సంఘాలు

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్29 (చిక్కిరి శ్రీకాంత్)







మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 28వ డివిజన్ కి సంబంధించిన సప్తగిరి కాలనీ వాసులందరూ కలిసి పార్కు స్థలంలో వినాయక మండపాన్ని నిర్మించుకున్నారు, ఈ యొక్క మండపంలో గణేష్ నవరాత్రులు, దేవి నవరాత్రులు, మహాశివరాత్రి జాగరణ వంటి కార్యక్రమాలు కాలనీ వాసులందరూ కలిసి గత కొన్ని సంవత్సరాలుగా జరుపుకుంటూ వస్తున్నారు...ఈ తరుణంలో కాలనీవాసులు మొన్న జరిగిన అసెంబ్లీ %డ% పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి మద్దతు తెలపడంతో వారిపై కక్షగట్టి మేయర్ మరియు స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ కుట్ర పన్ని ఇట్టి పార్కు స్థలాన్ని కచ్చితంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఒత్తిడి చేయడంతో నిన్న మధ్యాహ్నం హుటాహుటిన కమిషనర్ ఎవరికి ఏ ఆర్డర్ కాపీ చూపెట్టకుండా ఇంటిమేషన్ లేకుండా పోలీస్ బందోబస్తుతో వచ్చి వినాయకుని మండపాన్ని కూల్చి వేయడం జరిగింది ఈ విషయం తెలుసుకొని ఇవాళ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కాలనీ వాసులతో పాల్గొన్నారు...విషయం తెలుసుకొని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్, అందెల శ్రీరాములు యాదవ్ అక్కడికి చేరుకొని కమిషనర్ ని తక్షణమే బర్తరఫ్ చేయాలని, హిందూ మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తే లేదు అని ఈట్టి పరిస్థితులో రెండు రోజులు గడువు ఇస్తున్నాం ఈ వినాయకుని మండపం మళ్లీ పునర్ నిర్మించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇక్కడున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు సూచిస్తూ ఎలక్షన్ల అప్పుడే మనం రాజకీయం చేద్దాం ఎలక్షన్ అయిపోవగానే అందరినీ కలుపుకొని అభివృద్ధిలో భాగ్యసాములు కావాలి కానీ మా పార్టీలకు వస్తేనే మీకు రోడ్లు వేస్తాం, నీళ్లు ఇస్తాం, అభివృద్ధి చేస్తాం అనే మాటలు మంచివి కావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, సామ సంజీవరెడ్డి, నడికుడ యాదగిరి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, దడిగే శంకర్, గూడెపు ఇంద్రసేన, మాధురి వీర కర్ణ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిఎంసి మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, జోరల ప్రభాకర్, రవి నాయక్, రాజు, ఇంద్రావత్ రవి నాయక్, శురకర్ణ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, గుండె నాగార్జున, లాలం సందీప్, రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, శ్రీశైలం, నర్సింగ్ యాదవ్, కే భాస్కర్, సతీష్, పవన్, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ శ్రేణులు పాల్గొన్నారు.

# గుర్రం గూడా నుండి అల్మాస్గూడ రోడ్డుకు మోక్షం





పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్ 29 (చిక్కిరి శ్రీకాంత్)



నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం 250 కోట్లు మంజూరు చేయగా దయచేసి దాన్ని అడ్డుకోవద్దని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కి వినతి మీరు చేసిన మేం చేసినా ప్రజల కోసమే ప్రజా సంక్షేమం కోసమే మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల కంటే ముందు ఎక్కడైతే అసంపూర్తిగా రోడ్డు పనులు మిగిలి ఉన్నవో అట్టి పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యంగా గుర్రం గూడా నుండి అల్మాస్గూడ రోడ్డు వెడల్పు పనులు కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఎన్నికల కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం జరిగిందని.గడ్డం ఎంక్లేవ్ , అరవింద్ నగర్, శ్రీకృష్ణ నగర్, మారుతి నగర్, ఆదిత్య నగర్, లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఇన్ని రోజులుగా మీరు పడ్డ అవస్థలకు క్షమాపణ కోరిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా నూతనంగా విస్తరిస్తున్న కాలనీలు దృష్టిలో పెట్టుకొని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ పునరుద్ధరణకు నియోజకవర్గ అభివృద్ధి కోసం 250 కోట్లు మంజూరు చేయగా రాజకీయ దురుద్దేశంతోనే నేడు అట్టి నిధులను అడ్డుకుంటున్నారు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ మరియు అధికారులు మరియు కార్పొరేటర్లు , నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి రెండు లక్షలు విరాళాలు..

గో సంరక్షణకు ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవార్చుకోవాలి





ఘనాపూర్ రామలింగేశ్వర గోశాల,శివాలయం నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళాలు

ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరపకుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర గోశాల మరియు శివాల నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు బిజెపి ఓబిసి మోచ్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప విరాళం చేసినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధికై ఆధ్యాత్మిక దేవాలయాలపై ప్రతి ఒక్కరి కృషి ఉండాలని గుడి బడి విషయాల్లో నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్పకు డాక్టర్ రేటు సేవ రత్న అవార్డు వచ్చినందున ఘనంగా ఘనాపూర్ బిజెపి బూతు అధ్యక్షుడు చీపిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.అదేవిధంగా అంతారం గ్రామవాసి దండు వెంకట్ రాములు దేవాలయ నిర్మాణానికి 10 వేలు విరాళం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎస్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,ఘనపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్,బిజెపి నాయకులు వార్ల ఆంజనేయులు,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మైపాల్,బీజేవైఎం అధ్యక్షులు గడుసు మైపాల్, కార్యదర్శి హనుమంతు,వెంకట్ రాములు,శీను,విజయ్,వెంకటేష్,మహేష్, ఆంజనేయులు,చిపిరి రాములు, రాజశేఖర్,కొండ నర్సింలు,కృష్ణయ్య, శ్రీనివాస్,శేఖర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలుఅభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనితరెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్ 29 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో 77.79 లక్షల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి.కందుకూరు మండల కేంద్రంలోని లోని లెమూర్ శ్యామగడ్డ గ్రామం లో జిల్లా పరిషత్ నిధుల నుండి 10లక్షల రూపాయలతో సీసీ రోడ్డు , కందుకూరు ఎక్స్ రోడ్ లో 33లక్షల అంచనా వ్యయం తో భూగర్భ మురుగు నీటి కలువ , 17.32లక్షల తో సీసీ రోడ్ ,పులిమామిడీ గ్రమంలో 12.37లక్షలతో సీసీ , ధన్నారం గ్రామం లో 5.10లక్షలతో సీసీ రోడ్డు లకు స్థానిక జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద పండు జ్యోతి, ఎంపిటిసి సురసాని రాజశేఖర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కరిస్తా

/ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

/వినతిపత్రం అందజేసిన చండూరు పట్టణ చేనేత కార్మికులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చండూరు చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కారం అయ్యేలా చొరువ చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు నేతృత్వంలో చండూరు చేనేత కార్మిక సంఘం, చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిస్) ఆధ్వర్యంలో పలువురు చండూరు పట్టణ చేనేత కార్మికులు శనివారం మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన కార్మికులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రిఫ్ట్ ఫండ్ కు సంబంధించి పెండింగ్ చెక్కులు వెంటనే విడుదల అయ్యేలా ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. చేనేత మిత్ర ద్వారా నెలకు 3,000 వచ్చేలా చూస్తానన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను ఒక్కోటిగా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారంతోనే తన రాజకీయ జీవితం ప్రారంభమైందని గుర్తు చేశారు. వైఎస్ఆర్ హయాంలో 312 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేయించిన విషయం అందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిస్)అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,కర్నాటి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, రావిరాల శ్రీను, ఏలె శ్రీను,చెరుపల్లి కృష్ణ, ఏలే సుధాకర్, పున్న బిక్షమయ్య,ఏలే సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, ఏలె చంద్రశేఖర్, తిరందాసు దామోదర్, తిరందాసు ఆంజనేయులు, చిట్టిపోలు అంజయ్య, జూలూరు వెంకటేశం,రావిరాల రాజు, తిరందాసు నందు, గంజిబిక్షం, చెరుపల్లి రాము, తిరందాసు భాస్కర్, గానుగు వెంకటేశం, సంగెపు మల్లేశం, చెరుపల్లి శ్రీను, జూలూరు మల్లేష్,కర్నాటి శ్రీను చెరుపల్లి రాఘవేంద్ర, కర్నాటి వెంకటేశం, చెరుపల్లి రాజు, జెల్ల నాగరాజు, గుర్రం శేఖర్,చెరుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిస్తే




ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య
భువనగిరి జూన్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తే ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుంది కానీ నేటి ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం గంటలు తరబడి సెల్ ఫోన్లు మాట్లాడడం విద్యార్థులను పట్టించుకోకపోవడం నాలుగు ఐదు తరగతులు వచ్చిన అ ఆ లు ఏ బి సి డి లు రాకపోవడం మరి విద్యార్థులకు చదువు ఎలా వస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు మరి పాఠశాలలపై పర్యవేక్షణ లేకపోవడం ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవరించడం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై శ్రద్ధ పెట్టకపోవడం పిల్లల చదువుల కోసం వారి భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం జరుగుతుంది. మరి వీటన్నింటికీ ఎవరిది బాధ్యత ప్రభుత్వాన్నిదా ఉపాధ్యాయులుదా పర్యవేక్షణ లోపమా ఇప్పటికైనా ఉపాధ్యాయులు నీతి నిజాయితీగా పనిచేస్తూ విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించినట్లయితే 100% ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా లభించడం జరుగుతుంది. విద్యాశాఖ అధికారులు పాఠశాలలపై తనిఖీలు చేయకపోవడం కొన్నిచోట్ల ఉపాధ్యాయులతో మీలాకత్ కావడం వలన ప్రభుత్వ పాఠశాలలకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు వారానికి ఒక్కరోజు రెండు రోజులు మాత్రమే హాజరు కావడం మిగతా రోజులు డుమ్మా కొట్టడం ప్రభుత్వం ఇష్టానుసారంగా సెలవులు ఇవ్వడం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటేనే విరక్తి వచ్చే విధంగా మరి కొన్నిచోట్ల మధ్యాహ్నం రెండు మూడు గంటలకే పాఠశాలలు బంధు చేయడం. ఇలాంటివి చూస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు మనసు ఒప్పుకోలేక ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించడం జరుగుతుంది

## పులిగిల్ల మీదుగా బస్సును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన డిపో మేనేజర్



వలిగొండ జూన్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి గత కొన్నాళ్లుగా భువనగిరి టు పులిగిల్ల మీదుగా వలిగొండకు బస్సు చేరుకునేది కానీ కొన్ని కారణాలవల్ల ఆ బస్సు సర్వీసు రద్దు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దానితో అట్టి పరిస్థితిని గమనించి కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ పాశం స్వామి యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తో మాట్లాడి ఆ బస్సును పునరుద్ధరించవలసిందిగా వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ విషయంపై పరిశీలించిన డిపో మేనేజర్ స్పందించి రెండు మూడు రోజులలో బస్సును పంపిస్తామని హామీ ఇచ్చారు తదుపరి నైట్ హాల్ట్ బస్సులు కూడా తిరిగి పునరుద్ధరిస్తామని డిపో మేనేజర్ తెలియజేశారని జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ పాశం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లాలో వివిధ రంగాల్లో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశంపై శనివారం సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ జిల్లా వ్యాప్తంగా తాసిల్దార్. ఆర్ డి ఓ. అదనపు కలెక్టర్ రెవిన్యూ కలెక్టర్ వివిధ దశలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వారం గడువులోగా పరిష్కరించాల అన్నరూ. దరఖాస్తులను అనవసర కారణాలతో రిజెక్ట్ చేయకుండా నాణ్యతగా పరిష్కరించాలని అన్నారు. రాబోయే వారం రోజులు అందరూ తహసిల్దార్లు రోజుకు 100 చొప్పున దరఖాస్తుల పరిష్కారం చేయాలని అన్నారు

## శేషులేటి వాగు ఫీడర్ ఛానల్, వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పనులకు రిఎస్టిమేషన్ వేయండి

/బండలమ్మ చెరువు పనులకు కొత్త టెండర్లు పిలవాలి/నియోజకవర్గంలో ఉన్న చెరువులను పటిష్ట పరచడానికి చేపట్టాల్సిన పనులపై నివేదిక ఇవ్వండి/నీటిపారుదల సమీక్షలో అధికారులను ఆదేశించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

ప్రజా గింతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు లోని తన క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గంలోని సాగు నీటి సమస్యలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో శేషులేటి వాగు ఫీడర్ ఛానల్, వెల్మ కన్నె ఫీడర్ ఛానల్ పనులకు సంబంధించి కొత్తగా రీ ఎస్టీమెషిన్ వేసి తీసుకురావాలన్నారు. అదేవిధంగా బండలమ్మ చెరువు పనులకు కొత్త టెండర్లు పిలవాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఇరిగేషన్ శాఖ పంచాయతీరాజ్ శాఖలకు చెందిన చెరువులు కుంటలను పటిష్ట పరచడం,పూడిక తీయడం, చెరువుకట్టలపై లీకేజీలు లేకుండా పూడ్చడం, కంపచెట్లను తొలగించడం లాంటి పనులకు సంబంధించి ఎస్టిమేషన్ వేసి నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఫ్లోరైడ్ ప్రభావిత నియోజకవర్గం కావడం వల్ల నియోజకవర్గంలో ప్రవహించే వాగులపై ఎన్నిచోట్ల చెక్ డ్యాముల నిర్మాణం అవకాశం ఉందో ఎస్టిమేషన్ వేసి పంపివ్వాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి పలు మార్పులు సూచించారు. ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గంలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పరిధి ఉందని అలా కాకుండా నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న మర్రిగూడ, గట్టుప్పల్, చండూరు, నాంపల్లి మండలాలను మర్రిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోకి తీసుకురావాలని, యాదాద్రి భువనగిరి జిల్లా భౌగోళిక పరిధిలోని చౌటుప్పల్, సంస్థ నారాయణపూర్ మండలాలను చౌటుప్పల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాసిం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. విద్యార్థిని విద్యార్థులకు సరిపడా మౌలిక సదుపాలు ఉన్నాయా లేవా, ఇంకా ఎటువంటి అవసరం ఉన్నాయనే అంశాలకు సంబంధించి ఆరా తీశారు. అనంతరం సర్వేలు గురుకులాన్ని సందర్శించి మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి.



## చీర్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బోరు ప్రారంభోత్సవం

దాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బక్కని నర్సింగ్ రావు
ప్రజాగొంతుక న్యూస్ జూన్ 29, చీర్యాల.



మేడ్చల్ జిల్లా, కీసరమండలం, చీర్యాల డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బోరు ప్రారంభించడం జరిగింది, కాలనీకి బోరు ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాత బక్కని నర్సింగ్ రావు తన సొంత డబ్బులతో ఖర్చుపెట్టి, కాలనీవాసులు నీటి సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని కాలనీకి నీరు సమస్య తీర్చడం జరిగింది, ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కోళ్ల కృష్ణ యాదవ్, గ్రామ అధ్యక్షుడు బండారి మధు యాదవ్, సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, వనం దాస్ లక్ష్మీనారాయణ గౌడ్, బక్కని కుమార్ జెకె, రమేష్ గౌడ్, జై గోపాల్, శ్రీశైలం యాదవ్, రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏలూరి శ్రీనివాస్, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, ఏలూరి రాజు, చిందం శివ, చిందం అరుణ్, సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, కంచెమిది సంతోష్, సతీష్, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## అడ్వాన్స్ బ్యూటీ కేర్ శిక్షణ




ఎస్ఈడి సంస్థ స్టేట్ ప్రెసిడెంట్ క్రాంతి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్ 29 (చిక్కిరి శ్రీకాంత్)

జె కె ఫెన్నర్ ఇండియా లిమిటెడ్ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మహిళలకు నిర్వహిస్తున్న అడ్వాన్స్ బ్యూటీ కేర్ శిక్షణ మహిళా భవన్ లో ఈ నెల29న ప్రారంభమైంది . ఇందులో భాగంగా ఎస్ ఈ డి సంస్థ ప్రెసిడెంట్ క్రాంతి వెలగపూడి, గ్రామ మాజీ సర్పంచ్ బాలమణి, జె కె ఫెన్నార్ హెచ్ ఆర్.ఆదిత్యా, క్వాలిటీ హెడ్ శ్రీనివాస్ రావు ఎస్ఈడి సంస్థ రమేష్ , ఎస్ఈడి సంస్థ కో ఆర్డినేటర్ మీనా,పాల్గొన్నారు. ఈ శిక్షణా 45 రోజుల పాటు ఉంటుందని,మేకప్ హెయిర్ కట్ స్టైల్స్ మరియు మెహిందీ డిసైన్స్ కూడా నేర్పించడం జరుగుతుందని క్రాంతి వివరించారు, ఆదిత్యా మాట్లాడుతూ మహిళలకు ఎదుగుదలకు జె కె ఫెనర్ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు, శ్రీనివాస్ రావుఇండస్ట్రీ విజిట్ కి రావాలని చెప్పారు. మాజీ సర్పంచ్ బాలమణి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మహిళలని కోరారులి.




## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్ రావ్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఇటీవల అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని కొత్తపేటలోని తన నివాసంలో మార్యదపూర్వకంగా పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు. వారితో పాటు దేశపతి శ్రీనివాస్ మరియు దేవి ప్రసాద్ కలిశారు.

## ధర్మపురి శ్రీనివాస్ మరణించడం ఎంతో దురదృష్టకరం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాంగ్రెస్ పార్టీకి ఎంతో విశిష్ట సేవలందించిన మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణించడం ఎంతో దురదృష్టకరమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం ఆయన నివాసంలో డీఎస్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన డీఎస్ సేవలు మరువలేనియన్నారు. 2004,2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎదిగిన నాయకులల్లో శ్రీనివాస్ ఒకరున్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, దేశం కోసం యువత పని చేయాలని కోరుకున్న వ్యక్తుల్లో డీఎస్ ఒకరని తెలిపారు. అంతేగాక తెలంగాణ కోసం డీఎస్ ఎంతో పోరాటం చేశారన్నారు. అలాంటి మహనీయుడు శ్రీనివాస్ మరణించడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నానని తెలిపారు.

## నిర్మాణ పనులలో వేగం పెంచాలి :: రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కే అనిల్ కుమార్, ములుగు.

ములుగు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల , సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని అవసరమైతే అదనపు వర్కర్స్ తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించా లని , నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా మెడికల్ కళాశాల లో ఎన్ని కోర్స్ లు అందుబా టులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది , వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి అనే తదితర అంశాలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్ , ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే



ప్రజా గొంతుక జూన్ 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. అనంతరం మాట్లాడుతూ స్వగ్రామమైన గండుగులపల్లి పాఠశాలను అలాగే ఈ నియోజకవర్గంలోనున్న ప్రతి పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటానికి తను ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానని తెలియజేశారు. ఈ నియోజకవర్గంలో విద్యా వసతుల గురించి ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రతి పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు కానీ విద్యార్థులు కానీ ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానని నియోజకవర్గంలో ఏ పాఠశాలలో ఇబ్బంది వచ్చినా వెంటనే తనకు తెలియజేయాలని వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం అదే పాఠశాలలో దమ్మపేట మండల అంగన్వాడీ టీచర్స్ కు నూతన సిలబస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## సురక్ష ,సుకన్య, ఫసల్ బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



పిలుపునిచ్చిన బిజెపి పార్టీ కార్యకర్తలు
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 29/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమాను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి పార్టీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. శనివారం ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సురక్ష బీమా, జీవనజ్యోతి, బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి పథకం,ఫసల్ బీమా యోజన,కరపత్ర వివరాలను వాలంటరీ ఇంటిగ్రేడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సురక్ష బీమా పథకాలను 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల వారు ఎస్బిఐ ఖాతా ద్వారా వర్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలు కడితే ప్రమాద బీమా వర్తిస్తుందిఅన్నారు. మరియు 436 రూపాయలు కడితే రెండు లక్షల జీవిత బీమా వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి చెల్లుతుంది అన్నారు. ఈ బీమా లో దుర్ఘటన స్థాయి వైకల్యానికి కూడా ఈ బీమా వర్తిస్తుందని అన్నారు. మరింత సమాచారం కొరకు ఎస్బిఐ బ్యాంకు ను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సీతారాంరెడ్డి, మూలగండ్ల సందీప్ రెడ్డి, బల్ల సతీష్, గండ్రకోట తిరుపతి బుద్ధినేని రఘుపతిరావు చిలుకల అశోక్, తాళ్ల కుమార్ స్వామి, ధైనంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్డబ్ల్యూఆర్ ఫైన్ ఆర్ట్స్ సీటు సాధించిన బిట్స్ విద్యార్థి



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కే అనిల్ కుమార్, ములుగు.

ములుగు జిల్లా కేంద్రంలోని, బిట్స్ హై స్కూల్ విద్యార్థి అల్లి రిత్విక్ టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఫైన్ ఆర్ట్స్ లో సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బిట్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రజనీ కాంత్ మాట్లాడుతూ, మా పాఠశాల 5 వ తరగతి విద్యార్థి టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఫైన్ ఆర్ట్స్ లో సీటు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో 80 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసుకునే అవకాశం గల ఈ పాఠశాలలో మొత్తం 4000 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, వారి నుండి 400 మంది విద్యార్థులు మాత్రమే స్క్రీనింగ్ ఉత్తీర్ణులు కాగా చివరికి వారిలో చివరకు 80 మంది విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారనీ, రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 80 మంది విద్యార్థులతో మా పాఠశాల విద్యార్థి అల్లి రిత్విక్ కూడా ఉండడం మా పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. ఇది బాలాజీ పాఠశాలలకు మాత్రమే సాధ్యమని సీటు సాధించ డానికి కృషి చేసిన ఉపాధ్యా యులకు,విద్యార్థికి,తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఏటూరునాగారం మండల అధ్యక్షులుగా గంపల శివకుమార్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూన్ 29: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాలు మేరకు ములుగు జిల్లా, ఏటూరునాగారం మండల శాఖ అధ్యక్షులుగా గంపల శివకుమార్ ను నియమించినట్లు, జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ప్రకటించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు నియమితులైన గంపల శివకుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తనకి ఈ పదవి కట్టబెట్టిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వా నికి వారధిగా ఉండే, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి)ని మండలంలో, జిల్లాలో బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలో అన్ని గ్రామ కమిటీలను పూర్తిచేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని స్పష్టం చేశారు.

## క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ సస్పెండ్...

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజీ)
ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సిహెచ్. సదానందం పీసీ 114 క్రమశిక్షణ రాహిత్యంగా, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహారించినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజీ) రామగుండం కమిషనేరట్ పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ రాహిత్యంగా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, పోలీస్ వ్యవస్థ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ ఒక ప్రకటన లో తెలిపారు.

## వాట్సప్ లోకి ఏఐ వచ్చేసింది




మన వాట్సాప్ లోకి ఏఐ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేసింది
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూన్ 29 (చిక్కిరి శ్రీకాంత్)

మన వాట్సాప్ లోకి ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేసింది.... వాట్సాప్ యాప్ ఉన్న వారికి.... ఏఐ ఫీచర్ కనెక్ట్ అవ్వండి అనే మెసేజ్ వస్తుంది. వాట్సాప్ ఓపెన్ చేయగానే.... రైట్ సైడ్ కింద రెయిన్బో కలర్ లో ఏ ఐ సింబల్ కనిపిస్తుంది. రెండు నెలలుగా వాట్సాప్ ఫ్యూచర్ వస్తుందని కంపెనీ ప్రకటించింది. 2024 జూన్ 27 తేదీ నుంచి వాట్సప్ ఉన్నవారికి ఈపి కనిపిస్తుంది. ఇప్పటికే చాలామంది వాట్సఅప్ ఏఐ ఫీచర్ కనెక్ట్ అవుతున్నారు. ఎలా వర్క్ చేస్తుంది అనేది టెస్ట్ చేస్తుంది. గుడ్ మార్నింగ్ అంటే. డీటెయిల్ మెసేజ్ పెడుతుంది. ఏఐ గుడ్ మార్నింగ్ రిప్లై కు డేట్, మంత్, ఇయర్ ను చూపిస్తుంది. కొన్ని అంశాల్లో తప్పుడు చూపిస్తుందని నెటిజన్లు అంటున్నారు. తెలంగాణ సీఎం ఎవరో అని తెలుగులో అడుగుతే కేసీఆర్ పేరు చెప్తుంది. అది మొదటి రోజు మాత్రమే చెప్పింది ఇప్పుడు రేవంత్ రెడ్డి పేరు చెప్పడం జరుగుతుంది. వాట్సాప్ ఏఐ అదే హూ ఇస్ తెలంగాణ చీఫ్ మినిస్టర్ అని ఇంగ్లీషులో ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డి పేరు చెబుతుంది. ఇంగ్లీష్ వరకు బాగానే ఉన్న తెలుగు భాషలో ప్రశ్నిస్తే తప్పులు వస్తున్నాయని కొంతమంది నెటిజెన్లు స్క్రీన్ షాట్ పెడుతున్నారు.

## గ్రామాలలో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

గ్రామాలలో జీవనోపాధి కల్పించే అవకాశాలను గుర్తించాలిని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ తో కలిసి తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు వెంకటాపురం, మండలాల సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు , ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో , ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి , చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియ జేయాలన్నారు. గ్రామస్థాయిలో రైతులు ఎక్కువగా ఎలాంటి పంటలను పండిస్తున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, నూతన వంగడాలను సాగు చేస్తే రైతుకు మేలు జరుగుతుందా అనే అంశాలను కూడా నమోదు చేసుకోవాలని రైతుల పంట పొలాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పంటలు వేస్తే రైతులకు అధిక దిగుబడి వస్తుందో అనే విషయాలను కూడా తెలుసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయి గూడెం, మంగపేట, వాజేడు , వెంకటాపురం, మండలాల మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చౌటుప్పల ప్రత్యేక సర్వసభ్య సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పిఏసిఎస్ చౌటుప్పల్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం 3/7/2024 రోజున మధ్యాహ్నం 2.30 ని,,లకు చౌటుప్పల రైతు వేదికలో సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరుపబడును. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు రైతు బంధు పథకానికి సంబంధించిన సమస్యలపై మరియు సాగులో లేని భూములకు రైతు బంధు అందించడం అంశాలపై పిఏసిఎస్ చౌటుప్పల్ స్థాయిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి,వ్యవసాయ అధికారులు, పాల్గొనుచున్నారు. కావున చౌటుప్పల్ మండల రైతులు, సంఘ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని రైతులు పలు సూచనలు,సలహాలు తెలియజేయాలని సంఘ కార్యదర్శి వై రమేష్ తెలిపారు.

## అంగన్వాడి ఏకరూప దుస్తులు జులై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

అంగన్వాడి ఏకరూప దుస్తులను జూలై 5వ తేదీ వరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , డి ఆర్ డి ఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి పాల్సాబ్ పల్లి గ్రామంలో మహిళ సంఘ సభ్యులు సిద్ధం చేస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ఆసక్తి కలిగిన మహిళ స్వయం సంఘాల సభ్యులకు అందించడం జరిగిందని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలని , ఒక క్రమ పద్ధతిలో కుట్టే ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించిన గడువులోపు అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం , ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిన 466 మంది పెద్దపల్లి డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు ఇండ్ల కేటాయింపు







17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ లో ఇండ్ల కేటాయింపు

అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన పెద్దపల్లి పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొనీ లాటరీ పద్ధతిన 466 మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి సంవత్సరన్నర కాలం గడిచిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు చేయాలని ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతులు 6.5 కోట్లతో పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని, అప్పుడు లబ్ధిదారులు వారి ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు చేశామని, 2 లక్షల రుణ మాఫీ ప్రక్రియ జరుగుతుందని, రాబోయే వానాకాలం నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 466 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని, లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇండ్లు కేటాయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం.



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం,మన గ్రోమోర్ ఆధ్వర్యంలో అభ్యుదయ రైతులఆత్మయ కలయిక, ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, నుండి, కోరమండల్, మనగ్రోమోర్, కంపెనీ, వారు, అభ్యుదయ, రైతులను, గుర్తించి, వారిని, సంస్థ ద్వారా, రైతులను,సన్మానించారు,ఈ కార్యక్రమం లో జోనల్ మేనేజర్, శ్రీనివాస్ రెడ్డి, రైతు సోదరులకు, అందించిన, సేవల గురించి, తెలియజేయడం, జరిగింది,మన గ్రోమోర్ నుంచి వచ్చిన, కొత్త, ప్రోడక్ట్, మోటా డెమో , ను ఉత్తమ రైతుల చేత అవస్కరించడం, జరిగింది, కంపనీ మార్కెట్ ఏరియా మేనేజర్, నరేష్, మేనేజర్ అనిల్ ప్రోడక్ట్ యొక్క, ఉపయోగల గురించి, వివరించారు,ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి, రైతు లను, ఎంపిక చేయడం జరిగింది, అందులో, ఓదెల, మండలం,పోత్కపల్లి, గ్రామానికి చెందిన, వంగ సంధ్య, మహేష్, ఓదెల గ్రామానికి చెందిన, బోడకుంట మనిషా రాజు,ఎంపిక చేసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన బందారం అంజమ్మ మృతిచెందగా మధ్యతరగతి కుటుంబం కావడంతో విషయాన్ని తెలుసుకున్న జంగిటి విద్యనాథ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బందారం క్రాంతి, గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు జ్యోతి ఉమాపతి, గ్రామస్తులు శివయ్య, ధనంజయ,భద్రయ్య,నరసమ్మ, మల్లయ్య, సుదర్శన్ లు పాల్గొన్నారు.

## వ్యాయామంపై అవగాహన కల్పిస్తూ 10 కిలోమీటర్ల పరుగు



ప్రజా గొంతుక న్యూస్/ జనగామ

శారీరక వ్యాయామంపై అవగాహన కల్పిస్తూ జనగామ పట్టణ సీఐ, రఘుపతి రెడ్డి , ఎస్సై సృజన్ కుమార్ కానిస్టేబుల్ పోచయ్య,భానుచందర్ , జనగామ పట్టణ యువతి యువకు లు అందరితో కలిసి 10 కిలోమీటర్ల పరుగును విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ యొక్క పరుగు మినీ స్టేడియం వద్ద ప్రారంభమై జనగామ రైల్వే స్టేషన్ బ్రిడ్జి కోర్టు శామీర్పేట గ్రామం వరకు చేరుకొని తిరిగి కోర్టు బ్రిడ్జి రైల్వే స్టేషన్ మీదుగా మినీ స్టేడియం కు చేరుకోవడం జరిగింది. వ్యాయామంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని 10 కిలోమీటర్ల పరుగు పూర్తిచేయడం జరిగిందని వారు తెలియజేశారు.



## స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిబాలసాని లెనిన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్సుమెంట్ నిధులు విడుదల చేయుట గూర్చి...ఈ సందర్భంగా విద్యార్థి నాయకులూ లెనిన్ మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7 వేల పైచిలుకు కోట్లు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలనీ, నిధులు ఇవ్వకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారింది. కావున ఇట్టి విషయంలో మీరు విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ స్టాలిన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరామ్ అజాద్ జిల్లా సహాయ కార్యదర్శి కనుకుంట్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద బాంధవుడిలా ఎల్ఓసి అందజేసిన నాగపురి కిరణ్



ప్రజా గొంతుక న్యూస్ /బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందినదూసరి కనకయ్య కు మంత్రి కొండా సురేఖ సహకారంతో 2,50,000. రూ. ఎల్ ఓ సి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ . జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామ గీత కార్మిక కుటుంబానికి చెందిన దూసరి కనకయ్య కిడ్నీ సంబంధితవ్యాధితోబాధపడుతుండగా, వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా,నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే దేవాదయ మరియు అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండులక్ష యాభై వేల రూపాయల( 2,50,000 ) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని భాదితుడు కనకయ్య కు నాగపురికిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు కొండా సురేఖకి మరియు నాగపురి కిరణ్ కుమార్ కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి , ఉపాధ్యక్షుడు కుంట్ల కమలాకర్, ప్రధాన కార్యదర్శి గుడుగుల సతీష్, యూత్ అధ్యక్షుడు బొజ్జ అభి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బుల్లి అజయ్ , మాజీ సర్పంచ్ ఏనుగుల ఓజోల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిలువేరు బిక్షపతి, పిట్టల శ్రీనివాస్, రాసురి రాజయ్య, ధర్మారం అయ్యాలం,మూసిని లక్ష్మయ్య ,లింగంపల్లి రాజు ,చింతల రవి,గంజి గోపాల్ , మరియు యూత్ నాయకులు నిడిగొండ శ్రీమణి చంద్ర , దుల్మిట సంజయ్ నంద, ముషిని అఖిల్, బొడ్డు శ్రీకాంత్ కుంట్ల గణేష్, గాగిలాపురం భాను ,మేక ఆంజనేయులు మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,జనగామ పిఏసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి...

ప్రజాగొంతుక న్యూస్/ జనగామ